క్లుప్తంగా

'ఆదర్శ'లో ఇంటర్వ్యూలు



పర్వతగిరి : మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర మోడల్‌స్కూల్(ఆదర్శ)బాలికల వసతి గృహంలో ఖాళీగా ఉన్న వార్డెన్, కేర్‌టేకర్, హెడ్‌కుక్, అసిస్టెంట్ కుక్ పోస్టులకు సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు, వృత్తి అనుభవాలను త్రిసభ్య కమిటీ సభ్యులు ఎంఈఓ చదువుల సత్యనారాయణ, ఎంపీడీఓ చక్రాల సంతోష్‌కుమార్, తహసీల్దార్ కోమి పరిశీలించారు. హెడ్‌కుక్, అసిస్టెంట్ కుక్ అభ్యర్థులతో వంట చేయించి పరిశీలించారు.

ఆర్థికసాయం



దుగ్గొండి : మండలంలోని తిమ్మంపేటకు చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త తోటకూరి ఐలయ్య భార్య లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈమేరకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి రూ. 20వేల ఆర్థికసాయాన్ని పంపించగా జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమల సోమవారం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు, తోటకూరి రాజు, సర్పంచ్ మోడెం విద్యాసాగర్, దొనపాటి జనార్దన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రామారావు, ఏకాంబరం, సమ్మిరెడ్డి పాల్గొన్నారు.

రూ.15వేల నగదు..



అలాగే మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన మంద శాంత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులకు అదే గ్రామానికి చెందిన వేదశ్రీ ఇన్‌ఫ్రా డెవలపర్స్ డైరెక్టర్ పులిచేరు రాజశేఖర్ రూ.15వేల ఆర్థికసాయాన్ని అంజలి ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ గోర్కటి రాజుకుమార్ ద్వారా సోమవారం అందజేశారు. తొగర్రాయి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ గద్దల అశోక్ వైద్య ఖర్చుల కోసం రూ. రూ.10వేల నగదు అందించారు. ఈ కార్యక్రమంలో మంద అనిల్, పోగాకు విఘ్నేష్, క్రిష్ణమూర్తి, వెంకటేష్, కృష్ణంరాజు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



శ్రీనివాస్, అధ్యక్షుడు



రమణయ్య, కార్యదర్శి

చెన్నారావుపేట : చెన్నారావుపేట టీపీయూఎస్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఉప్పరపల్లి పాఠశాల గణిత ఉపాధ్యాయుడు గొడుగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా లింగాపురం పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు తుంగళపల్లి రమణయ్య, కోశాధికారిగా అక్కల్‌చెడ పాఠశాల హెచ్‌ఎం కె. ఎల్లయ్య, ఉపాధ్యక్షురాలిగా కేజీబీవీ సోషల్ టీచర్ ఎం.సరస్వతిలను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి పిన్నింటి బాలాజీరావు తెలిపారు. అలాగే గౌరవ అధ్యక్షురాలుగా పర్వత రమణారావు, మహిళా విభాగం కన్వీనర్‌గా మాదంశెట్టి జయశ్రీ, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఆమంచ రవికుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా పిన్నింటి బాలాజీరావులను ఎన్నుకున్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్



శ్రీనివాస్

గీసుకొండ : కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడిగా ఆరెపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తుమ్మనపెల్లి శ్రీనివాస్ సోమవారం ఎన్నికయ్యారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నాగారపు స్వామి(కొమ్మాల), ప్రధాన కార్యదర్శులుగా ఎంపీటీసీ కాయిత భిక్షపతి(శాయంపేటహవేలి), అప్పని కరుణాకర్(మచ్చాపూర్), కూసం రమేశ్(గంగదేవిపల్లి)లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

'కామాటిపై చర్య తీసుకుంటాం..'

వరంగల్ రూరల్ : పర్వతగిరి మండల కేంద్రంలోని దళిత అభివృద్ధి శాఖ(బాలుర) హాస్టల్‌లో కామాటిగా పనిచేస్తున్న తాటికాయల ఆనందం మద్యం మత్తులో విద్యార్థులను కర్రతో బెదిరిస్తూ.. నానా దుర్భాషలాడిన ఘటనపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఏఎస్‌డబ్ల్యూఓ వెంకట్‌రెడ్డి సోమవారం తెలిపారు. కామాటి దూషించిన వీడియోను విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పంపించగా.. వారు హెచ్‌డబ్ల్యూఓ కంజర్ల రవికుమార్, ఏఎస్‌డబ్ల్యూఓ వెంకటరెడ్డికి ఫార్వర్డ్ చేశారు. గతంలో కామాటి తాటికాయల ఆనందం తప్పతాగి విధులకు హాజరైనట్లు ఫిర్యాదులు కూడా ఉన్నాయి.

నర్సంపేట: స్వామివారి ఊరేగింపు ఎదుట మహిళల కోలాటం



చెన్నారావుపేట: పూజలు నిర్వహిస్తున్న భక్తులు



నర్సంపేట రూరల్: గురిజాల గ్రామంలో..



భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి

జిల్లావ్యాప్తంగా వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం ఆలయాలు కిటకిటలాడాయి. ఉదయం నుంచే భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పలు మండలాల్లోని ఆయా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



ప్రత్యేక అలంకరణలో సిద్దేశ్వరుడు



స్వామివారి పల్లకి సేవ..



ఖానాపురం: వైకుంఠ ఏకాదశి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



రాయపర్తి: రామాలయంలో ప్రత్యేక పూజలు..



నర్సంపేట: పల్లకి సేవలో స్వామి వారు



పర్వతగిరి: పూజలు నిర్వహిస్తున్న భక్తులు



నర్సంపేట: వేణుగోపాల వేంకటేశ్వరస్వామికి..

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న ఇనగాల వెంకట్రాంరెడ్డి

గీసుకొండ : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తానే పరకాల స్థానానికి పోటీ చేస్తానని, కార్యకర్తలు, నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇనగాల వెంకట్రాంరెడ్డి అన్నారు. సోమవారం గీసుకొండలో కాంగ్రెస్ మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అక్రమంగా 11 మంది కాంగ్రెస్ నాయకులపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టించారని, ఆయన అనుచరులు చేస్తున్న మొరం దందా, భూ కబ్జాలను ప్రజలు ఎండగట్టాలన్నారు. అక్రమంగా వేల కోట్లు సంపాదించి బీజేపీతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. తాను డబ్బు సంపాదించుకోవడానికి రాజకీయాల్లోకి రాలేదన్నారు. ఎమ్మెల్యే వచ్చే ఎన్నికల్లో ఓటుకు రూ. 5 వేలు ఇస్తారని ప్రచారం చేస్తున్నారని, ఎన్ని ఇచ్చినా ఈ సారి పరకాలలో గెలిచేది కాంగ్రెస్ అన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,ఎంపీపీ భీమగాని సౌజన్య, జిల్లా, మండల నాయకులు చాడ కొమురారెడ్డి, కొండేటి కొమురారెడ్డి, ఎంపీటీసీలు భిక్షపతి, కోమల, రజిత సారంగం, మాజీ సర్పంచ్ తుమ్మనపెల్లి శ్రీనివాస్,ఉపసర్పంచ్ అప్పని కరుణాకర్, వజ్ర రాజు, ఆకుల రుద్రప్రసాద్, ఆంగోతు వీరన్న, రాజు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి



కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభిస్తున్న ఎస్సై, ప్రిన్సిపాల్

నెక్కొండ : విద్యార్థులు ఇష్టపడి చదివి సమాజంలో గుర్తింపు పొందేలా ఉన్నతులుగా ఎదగాలని ఎస్సై సీమాఫర్హీన్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం విద్యార్థులకు ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనాన్ని ఎస్సై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కళాశాల ప్రిన్సిపాల్ కరుణశ్రీ సొంత ఖర్చులతో విద్యార్థులకు మధ్యాహ్నభోజనం అందించడం అభినందనీయమన్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ఎంతగానో దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు. కళాశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట కళాశాల ప్రిన్సిపాల్ అశోక్, కళాశాల ఎన్‌సీసీ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.బాబు, అధ్యాపకులు రమణాకర్, ప్రభాకర్, సంపత్, సువర్ణవేణి, రంజిత్‌కుమార్, కీర్తి, భీమేందర్, శ్రీలత, లక్ష్మణ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సమష్టిగా సమస్య పరిష్కరించుకోవాలి

నెక్కొండ : గ్రామంలో ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే సామరస్యంగా పరిష్కరించుకోవాలి. వ్యక్తిగత కక్షలకు తావివ్వొదని ఎస్సై సీమాఫర్హీన్ అన్నారు. మండలంలోని దీక్షకుంట శివారు సీతారాంపురం గ్రామంలో పాత రోడ్డును వెడల్పు చేసే క్రమంలో గ్రామస్తులు రైతుల పంట చేనులను ధ్వంసం చేశారంటూ అందిన ఫిర్యాదుతో సోమవారం ఎస్సై విచారణ చేపట్టారు. ముదిగొండ రోడ్డు నుంచి పాత సీతారాంపురం గ్రామం వరకు రోడ్డు విస్తరణ పనులు చేయాలని గ్రామ సభలో తీర్మానం చేసుకున్నట్లు సర్పంచ్ దూడల చంద్రమౌళి తెలిపారు. తీర్మానం మేరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న భూ యాజమానులు సహకరించాలని సూచించి, పనులు మొదలు పెట్టామని తెలిపారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన జక్కుల రవి, కత్తుల అశోక్ మరి కొందరు రైతులు పనులను అడ్డుకున్నట్లు ఆయన ఎస్సైకి వివరించారు. కాగా రోడ్డు విస్తరణ పనుల కోసమని పంట చేన్లను ధ్వంసం చేయడం సరికాదని బాధిత రైతులు వాగ్వాదానికి దిగారు. దీంతో విచారణలో భాగంగా ఇరువర్గాలకు పలు సూచనలు చేసి, సర్పంచ్ సమక్షంలో గ్రామస్తులు, రైతులు సమావేశమయ్యారు. గ్రామ అభివృద్ధికోసం రాజకీయాలకు అతీతంగా సమస్యను పరిష్కరించుకోవాలని ఎస్సై పేర్కొన్నారు.

ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు



ఎస్సైని కలిసిన కాంగ్రెస్ మండల కమిటీ సభ్యులు

సంగెం : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీఓ కొమురయ్య, ఎస్సై పెండ్యాల దేవేందర్‌లను మర్యాదపూర్వకంగా సోమవారం కలుసుకున్నారు. శాలువా కప్పి, బొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శులు భాషిపాక సదయ్య, అనుముల కుమారస్వామి, యూత్ మండల అధ్యక్షుడు ఆగపాటి రాజు, ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండేటి రాజు, నాయకులు శ్రీకర్, సాంబయ్య, రవి, శివబాలకృష్ణ, ఉప్పలయ్య, కుమార్, వనమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి



నెక్కొండ: ఎమ్మార్సీ భవనంలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ, పీఆర్టీయూ నాయకులు

నెక్కొండ : ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని పీఆర్టీయూ(టీఎస్) మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాలోత్ ప్రతాప్‌సింగ్, కర్ర యాకుబ్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో సోమవారం ఆ సంఘం కేలెండర్, జిల్లా, మండల టేబుల్ కేలెండర్‌లను వారు ఆవిష్కరించి, మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో పదోన్నతులు లేకుండానే ఉపాధ్యాయులు పదవీ విరమణ పొందుతున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రత్నమాల, ఆ సంఘం రాష్ట్ర బాధ్యులు శ్రీధర్‌రెడ్డి, రవీంద్రనాథ్, తిరుపతిరెడ్డి, కుమారస్వామి, జిల్లా, మండల బాధ్యులు మధుసూదన్‌రెడ్డి, శ్రీనాథ్, మల్సూర్య, లావణ్య, ఐలయ్య, రఘుపతి, ఈర్యా, భిక్షపతి, పీజీ హెచ్‌ఎంలు శ్రీధర్, జ్యోతిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



చెన్నారావుపేటలో..

క్యాలెండర్ ఆవిష్కరణ

చెన్నారావుపేట : పీఆర్‌టీయూటీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంపీపీ బాదావత్ విజేందర్, ఎంపీడీఓ కూచన ప్రకాష్, ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్‌రెడ్డి, మండల నోడల్ ఆఫీసర్ ఫ్లోరెన్స్, కాంప్లెక్స్ హెచ్‌ఎం రజినిలు సోమవారం ఆవిష్కరించారు. మండల అధ్యక్షుడు పూజారి శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి గుండేటి మహేందర్, రాష్ట్ర బాధ్యులు ఇంద్ర కర్ణాకర్‌రెడ్డి, రాయపురెడ్డి, రవి, జ్యోతి, అనుపమ, శేఖర్ ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్



పర్వతగిరిలో..



వర్ధన్నపేట: అరెస్ట్ అయిన కాంగ్రెస్ నాయకులు



రాయపర్తి: అరెస్ట్ చూపుతున్న ఎస్సై రాజు



దుగ్గొండి: పోలీస్‌స్టేషన్‌లో..



నర్సంపేట: పోలీసుల అదుపులో కాంగ్రెస్ పార్టీ నాయకులు

నర్సంపేట : హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ధర్నాకు వెళ్లకుండా సోమవారం తెల్లవారుజామున కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేయడం సరికాదని నర్సంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యలు అన్నారు. ఈ మేరకు పోలీసులు కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచ్‌లకు నిధులు రాక అప్పుల పాలై ఎంతో మంది ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. సర్పంచ్‌లకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కౌన్సిలర్ ములుకల వినోద, మహేశ్వరం సర్పంచ్ మాడుగుల కవిత, నాగుర్లపల్లి సర్పంచ్ కందికొండ రజిత, దాసరపల్లి సర్పంచ్ పెండ్యాల శ్రీనివాస్, తుమ్మలపల్లి సందీప్, ఆడెపు రమాదేవి, పెద్దపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టు దుర్మార్గం

పర్వతగిరి : హైదరాబాద్‌లో తలపెట్టిన ధర్నాకు వెళ్లకుండా యూత్ కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసి పర్వతగిరి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం దుర్మార్గమని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్ అన్నారు. పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, కొమ్ము రమేష్, బొక్కల ప్రమోద్, ఉడుతల కృష్ణ పాల్గొన్నారు.

దుగ్గొండి : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన ధర్నా దృష్ట్యా ముందస్తు చర్యల్లో భాగంగా పలువురు మండల కాంగ్రెస్ నాయకులను పోలీసులు సోమవారం తెల్లవారుజామున అరెస్టు చేశారు. సాయంత్రం సొంత పూచికత్తుపై విడుదల చేశారు. అరెస్టయిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, కొలిపాక బుచ్చయ్య, కామిశెట్టి రమేష్, కొమ్ము లక్ష్మయ్య, అడప బుచ్చయ్య, మనుబోతుల రవి, శంకేషి రాజుకుమార్ ఉన్నారు.

అరెస్టులు అప్రజాస్వామికం

వర్ధన్నపేట : టీపీసీసీ పిలుపు మేరకు సోమవారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద శాంతియుతంగా ధర్నా తలపెట్టగా సోమవారం తెల్లవారు జామున వర్ధన్నపేట పోలీసులు కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్‌లు అప్పులు తెచ్చి గ్రామాల అభివృద్ధికి నిధులు పెట్టి పనులు చేసి ఆ డబ్బులు రాక వడ్డీలు పెరిగి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మెట సుధీర్, బంగారు సదానందం, ఎర్ర శ్రీకాంత్, కొండేటి బాలకృష్ణ, అఖిల్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

రేవంత్‌రెడ్డి అరెస్ట్‌ను ఖండిస్తున్నాం

చెన్నారావుపేట : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టిన ధర్నాను విచ్ఛిన్నం చేయడానికి పోలీసులు అక్రమంగా హౌస్ అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య, లింగాపురం సర్పంచ్ తప్పెట రమేష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అమీరుద్దీన్‌లు అన్నారు. ఈ మేరకు సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. దుర్మార్గమైన పాలన కొనసాగిస్తున్న బీఆర్‌ఎస్ పాలకులకు రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.

ధర్నాకు వెళ్లకుండా కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెన్నారావుపేట గ్రామ యువజన అధ్యక్షుడు లక్కరాజు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జీపీల నిధులు వేరే వాటికి మళ్లించి గ్రామ అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదన్నారు. బీసీ సెల్ గ్రామ అధ్యక్షుడు గుంజె రమేష్‌లు ఉన్నారు.

రాయపర్తి : ఇందిరాపార్కు ధర్నాకు మద్దతుగా బయలు దేరిన కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు స్థానిక ఎస్సై బండారి రాజు తెలిపారు. సోమవారం కాంగ్రెస్ నాయకుల అరెస్ట్‌ను చూపించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, మచ్చ నీలయ్య, కోతి వీరయ్య, ఇల్లందుల భగవాన్, గుగులోత్ శ్రీనివాస్, మచ్చ రమేష్, ఎండీ మహమూద్, భిక్షపతి, పీరని ప్రవీణ్, కసరబోయిన రాజును అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ



నల్లబెల్లి : ఈనెల 9న హైదరాబాద్‌లోని సందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపీ బీమిరెడ్డి నర్సింహరెడ్డి శతజయంతి వారోత్సవ సభను విజయవంతం చేయాలని ఎంసీపీఐ(యూ) మండల కార్యదర్శి దామ సాంబయ్య అన్నారు. ఈ మేరకు వాల్ పోస్టర్‌లను మండల కేంద్రంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సభకు ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, విద్యార్థులు, యువకులు, మహిళలు, కార్మికులు, రైతులు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్త నాగరాజు, బోళ్ల సుదర్శన్, నాయకులు మార్తా సుద, బొట్ల రాజు, కామెరా రాములు, పాడేటి వీరయ్య పాల్గొన్నారు.

పాఠశాలలకు చేరిన బియ్యం



సాక్షి ఎఫెక్ట్..

సంగెం : ఎఫ్‌సీఐ నుంచి మండలంలోని వివిధ పాఠశాలలకు సోమవారం బియ్యం చేరాయి. వర్ధన్నపేట ఎంఎల్‌ఎస్ పాయింట్ నుంచి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో బియ్యం ప్రతి నెల 10వతేదీలోగా రాకపోవడంతో 20 రోజులుగా వీలున్న చోట అరువు తెచ్చి మధ్యాహ్నభోజనం వడ్డిస్తున్న విషయం, బియ్యం లేక కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు పస్తులుంటున్న విషయం సాక్షి దినపత్రికలో గత డిసెంబర్ 31వ తేది శనివారం రోజున 'భోజనం కోసం ఎదురు చూపులు' అనే శీర్షికన ప్రత్యేక కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన సంబంధిత ఉన్నతాధికారులు సోమవారం మండలానికి ప్రతి నెల రావాల్సిన 31 క్వింటాళ్ల బియ్యం ఆయా పాఠశాలలకు చేరుకున్నాయి. బియ్యం నిండుకున్న విషయాన్ని సాక్షి ప్రత్యేక కథనం ప్రచురించి ఇచ్చినందుకు పలువురు సాక్షికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆరోపణలు సరికాదు

నర్సంపేట : నర్సంపేటలోని గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలను అధికార పార్టీ వారు చింపారని ఆరోపణలు చేయడం సరికాదని, దీనిని ఖండిస్తున్నామని టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ అన్నారు. ఈ మేరకు పట్టణంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయరాకుల సారంగం, వేణుముద్దల శ్రీధర్‌రెడ్డి, వేల్పుగొండ రాజు, రావుల సతీష్, పెండ్యాల యాదగిరి, బైరి తిరుపతిరెడ్డి, చుక్క అనిల్, మండల శ్రీనివాస్ పాల్గొన్నారు.

కరాటేలో బెల్టుల అందజేత

నర్సంపేట : షోటోఖాన్ జపాన్ కరాటే దూ ఇండియా హంబు సంస్థ ఇండియా చీఫ్ ఇన్‌స్పెక్టర్, ఎగ్జామినర్ షిహాన్ రచ్చ శ్రీనుబాబు సోమవారం బొందబడి స్కూల్ ఆవరణలో విద్యార్థులకు బెల్ట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లో బెల్ట్ విభాగంలో వడిచర్ల రక్షిత్, సుశాంత్, ఆరెంజ్ బెల్ట్ చరణ్, ఓర్సు మనీష్, మహేంద్ర, బ్లూ బెల్ట్ విభాగంలో చరణ్, రక్షిత్, గ్రీన్ బెల్ట్ విభాగంలో ఎండి.రవష్ఖాన్, పర్పుల్ బెల్ట్ విభాగంలో తపస్వి అర్హత సాధించారు. వీరికి సంస్థ సర్టిఫికెట్లు, బెల్టులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామినర్ భవానిచంద్ బ్లాక్ బెల్ట్ 5వ డాన్, డోజో ఇన్‌చార్జ్ సాయిపవన్, హర్షద్, రాంచరణ్ ఉన్నారు.